PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 79 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 04 రూ - 03/- సోమవారం 18 మార్చి 2024




ఎలాంటి అనుమతులతో నడుపుతున్నారు...
ఇటుక బట్టీలను అధికారుల అండదండలతోనా?




ఏఎస్ఆర్‌టీయూ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా సజ్జనార్

# చంద్రబాబు చేరికతో ఎన్డీయేకు మరింత బలం: ప్రధాని మోడీ



**చిలకలూరిపేట,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేరికతో ఎన్డీయే బలం మరింత బలపడిందని ప్రధాని మోడీ అన్నారు. చంద్రబాబు, పవన్ ఆంధ్రప్రదేశ్ కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. జూన్ 4న ఫలితాల్లో ఎన్డీయేకు 400 సీట్లు దాటాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే మన లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పారు. పేదల కోసం ఆలోచించేది ఎన్డీయే ప్రభుత్వమే.. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారని ప్రధాని మోడీ వివరించారు.

# దేశ ప్రజలు కాంగ్రెస్ వైపే... రాహుల్ గాంధీ




**ముంబయి, మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** అధికార భారతీయ జనతా పార్టీ (బిజెపి) 'బాగా గోల చేస్తుంటుంది' కానీ రాజ్యాంగాన్ని 'మార్చేందుకు' తగినంత ధైర్యం ఆ పార్టీకి లేదు అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆదివారం ఆరోపించారు. అయితే, సత్యం, దేశ ప్రజలు తన పక్షాన ఉన్నట్లు రాహుల్ చెప్పారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు, కాంగ్రెస్ దానికి చేసిన వక్రీకరణలను, అనవసర చేర్పులను సరిదిద్దేందుకు' పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ తన పార్టీకి ఉండాలని బిజెపి ఎంపి అనంత్‌కుమార్ హెగ్డే ఇటీవల వ్యాఖ్యానించిన విషయం విదితమే. హెగ్డే వ్యాఖ్యలతో నెలకొన్ని వివాదం సద్దుమణిగేలా చేసేందుకు బిజెపి వెంటనే జోక్యం చేసుకుని అవి ఆయన 'వ్యక్తిగత అభిప్రా యం'గా పేర్కొన్నది. అంతే కాదు. ఆయన నుంచి వివంˇణను కూడా పార్టీ కోరింది.ముంబయిలో మహాత్మా గాంధీ నివాసమైన మణి భవన్ నుంచి ఆగస్ట్ క్రాంతి మైదాన్ వరకు 'న్యాయ్ సంకల్ప్ పాదయాత్ర'ను రాహుల్ గాంధీ ప్రారంభించిన అనంతరం ఒక హాల్‌లో సభికులను ఉద్దేశి ంచి ప్రసంగించారు. బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం కోసం భారత్ పోరాటం సమయంలో 1942లో ఆగస్ట్ క్రాంతి మైదాన్ నుంచి క్విట్ ఇండియా ఉద్యమం మొదలైంది. 'బిజెపి నానా హడావిడి చేస్తుంటుంది. కానీ రాజ్యాంగాన్ని మార్చేందుకు తగినంత ధైర్యం ఆ పార్టీకి లేదు. సత్యం, ప్రజల మద్దతు మా వైపు ఉన్నాయి' అని రాహుల్ చెప్పారు. ప్రస్తుత పోరు రెండు 'భావనల' మధ్యే కానీ బిజెపి, కాంగ్రెస్ మధ్య కాదు అని ఆయన అన్నారు. 'దేశాన్ని కేంద్రీకృతంగా పాలన సాగించవచ్చునని ఒకరు భావిస్తుంటారు. అందులో ఒకరికి అంతా తెలిసి ఉంటుంది.అందుకు విరుద్ధంగా అధికార వికేంద్రీకరణ ఉండాలని, ప్రజల వాణి వినిపించాలి మేము భావిస్తుంటాం' అని రాహుల్ చెప్పారు. ఒక వ్యక్తికి ఐఐటి పట్టా ఉన్నంత మాత్రాన అది ఆ వ్యక్తిని రైతు కన్నా మరింత జ్ఞానవంతుడిని చేయదు' అని ఆయన అన్నారు. అయితే, బిజెపి ఈ విధంగా పని చేయదని రాహుల్ విమర్శించారు. '(ప్రధాని) మోడీ, ఆర్ఎస్ఎస్‌లకు పరిజ్ఞానం ఒక వ్యక్తికే ఉంటుందని, రైతులు, కూలీలు, నిరుద్యోగ యువతకు ఎటువంటి పరిజ్ఞానం ఉండదని భావన ఉంటుంది' అని రాహుల్ ఆరోపించారు.

# ప్రవీణ్ కుమార్‌కు టిఎస్‌పిఎస్సీ చైర్మన్ ఆఫర్ ఇచ్చా: సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రవీణ్ కుమార్‌కు టిఎస్‌పిఎస్సీ చైర్మన్ ఆఫర్ ఇచ్చానని.. కానీ, ఆయన దానిని తిరస్కరించారని చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌లో చేరనున్నారనే వార్తలపై సిఎం స్పందించారు. ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌లో చేరతారని తాను అనుకోవడం లేదన్నారు.ప్రవీణ్ కుమార్ పట్ల తనకు గౌరవం ఉందన్నారు. ప్రవీణ్ కుమార్ సర్వీసులో ఉంటే డిజిపి అయ్యేవారని ఆయన చెప్పారు. సమాజానికి ఇంకా ఏదో చేయాలన్న తపనతో ప్రవీణ్ కుమార్ ఉన్నారని సిఎం రేవంత్ చెప్పారు. ఇప్పుడు కెసిఆర్‌తో చేరితే దానిపై ఆయనే ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# అప్పుడు నిజాం... ఇప్పుడు కెసిఆర్ పాలన అంతమైంది: రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బిఆర్ఎస్ అధిన ేతన కెసిఆర్ నాశనం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. నియంత ఎప్పుడూ సంస్కృతిని ధ్వంసం చేయాలని చూస్తాడని చురకలంటించారు. మీట్ ది మీడి యా కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. 1948 సెప్టెం బర్ 17కు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే 2023 డిసెంబర్ 3కు చరిత్రలో అంతే ప్రాముఖ్యత ఉందని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం రాచరిక పాలన అంతమైందని, 2023 డిసెంబర్ 3న కెసిఆర్ పాలన అంతమైందని చురకలంటించారు. మా వారసులే అధి కారంలో ఉండాలని నిజాం నవాబు కోరుకున్నారని, అభి వృద్ధి చేశాను కాబట్టి తానే అధికారంలో ఉండాలని నిజాం కోరుకున్నారని, నిజాంలాగే కెసిఆర్ కూడా రాచరికాన్ని తేవాలని చూశారని ఎద్దేవా చేశారు. వారసుడిని సిఎం చేయాలని కెసిఆర్ అనుకున్నారని, వారసత్వాన్ని తలపై రుద్దాలని చూసినప్పుడు తెలంగాణ సమాజం ఏకమై తీర్పు ఇచ్చారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని అధికారం ప్రజలు దించారని, నిజాం నకలునే కెసిఆర్ చూపించారని, ప్రజాస్వామ్యంపై కెసిఆర్‌కు నమ్మకం లేదని, ఏనాడూ ప్రజల స్వేచ్ఛను కెసిఆర్ గౌరవించలేదని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజులు పూర్తి చేసుకున్నామని, ధర్నా చౌక్‌లో నిరసనలకు అనుమతులు ఇచ్చామని, తెలంగాణ వాహన రిజిస్ట్రేషన్‌లో టిజి బదులు టిఎస్ తీసుకొచ్చారని, టిఆర్ఎస్ నకలుగానే టిఎస్ అనేది తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ పాటను కెసిఆర్ రాష్ట్రగీతంగా ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన తరువాత కవులు, కళాకారులు గడిల్లో దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# నేడు సుప్రీంకోర్టులో కవిత భర్త కంటెంప్ట్ అఫిడవిట్



**న్యూఢిల్లీ,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ ఈడీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత మొదటి రోజు విచారణ ఆదివారం పూర్తి అయింది. కవిత విచారణను ఈడీ అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ తర్వాత కవితను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్, కవిత భర్త అనిల్, లాయర్ మోహిత్ రావు కలిశారు. సోమవారం సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత భర్త కంటెంప్ట్ అఫిడవిట్ దాఖాలు చేయనున్నారు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కవిత భర్త అనిల్ అఫిడవిట్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది.

# మరో కేసులో కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు




**ఢిల్లీ,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సమన్లు జారీ చేశారు. ఈ సమన్లు ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించినది కాదు అని మంత్రి అతిశీ తెలిపారు. ఢిల్లీ జల మండలిలో జరిగిన అవకతవకలపై ఇడి సమన్లు జారీ చేయడంతో పాటు మార్చి 21న ఆయన హాజరు కావాలని పేర్కొందన్నారు.ఢిల్లీ మద్యం స్కామ్‌లో సిఎం కేజ్రీవాల్ కు ఇడి ఇప్పటివరకు ఎనిమిది సార్లు సమన్లు పంపిన విషయం విధితమే. కేజ్రీవాల్ స్పందించకపోవడంతో ఢిల్లీ కోర్టులో ఇడి ఫిర్యాదు చేసింది. కోర్టులో విచారణకు కేజ్రీవాల్ హాజరయ్యారు. దీంతో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్ ఇడి సమన్లు జారీ చేయడంతో ఇది తొమ్మిదో సారి కావడం గమనార్హం. దీంతో ఆప్ నేతలు ఖండించారు. జలమండలికి సంబంధించిన కేసులో ఇడి సమన్లు జారీ చేసిందని ఢిల్లీ మంత్రులు స్పందించారు.ఈ సందర్భంగా ఆఫ్ మంత్రి అతిశీ మీడియాతో మాట్లాడారు. మద్యం కేసులో అరెస్టు చేయలేమని బిజెపి

వివరాలు 2లో

# వంద రోజుల్లో.. వంద తప్పులు, పదేళ్ల తరువాత.. రైతులకు తిప్పలు

- నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన 'అబద్ధాల హస్తం' - వంద రోజుల కాంగ్రెస్ పాలనపై ఎక్స్ వేదికగా వంద ప్రశ్నలు సంధించిన బిఆర్ఎస్




# ఖబర్దార్ సిఎం రేవంత్... ఒళ్లు దగ్గర పెట్టుకో !

- ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని హెచ్చరించిన ఈటెల
- వ్యాపారులను బెదిరించిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుంది
- సిఎం పదవి చేపట్టిన నెలరోజుల్లో రెండు నాల్కల ధోరణి



## కాంగ్రెస్‌లో చేరిన దానం, రంజిత్



**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, బిఆర్ఎస్ ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి ప్రెసిడెంట్, సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో రంజిత్ రెడ్డి, దానం ఆ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ఎంపి రంజిత్ రెడ్డి ఆ పార్టీకి రాజీ నామా చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ముఖ్య నేతలు ఇతర పార్టీలలో చేరుతున్నారు. దీంతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కలవరానికి గురవుతున్నారు. జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వర్ధన్నపేట మాజీ ఎంఎల్ఎ ఆరూరి రమేశ్ బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి బిజెపిలో చేరారు, ఇంకా కొంత మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మరో కేసులో కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

భావించడంతో మరో తప్పుడు కేసును బయటకు తీసిందని ఆమె మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ ప్రచారానికి వెళ్లకుండా బిజెపి అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. అందులో భాగంగానే కేజ్రీవాల్ ఇడి సమన్లు జారీ చేసిందని ధ్వజమెత్తారు. ఈ కేసు గురించి ఎవరికి తెలియదని, ఇది తప్పుడు కేసు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏఎస్ఆర్‌టీయూ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా సజ్జనార్



**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):**కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నియామకమయ్యారు. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటెంట్ సెంటర్‌లో జరిగిన ఏఎస్ఆర్టీయూ 54వ జనరల్ బాడీ మీటింగ్‌లో స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా దేశంలోని ఆర్టీసీల ఎండీలు వీసీ సజ్జనార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవీలో ఆయన ఏడాది పాటు కొనసాగుతారని ఏఎస్ఆర్టీయూ వెల్లడించింది. అలాగే స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా టీఎస్ ఆర్టీసీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ రఘునాథ రావు ఎన్నికైనట్లు తెలంగాణ ఆర్టీసీ తెలిపింది. సజ్జనార్‌కు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తనను స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఖబర్దార్ సిఎం రేవంత్... ఒళ్లు దగ్గర పెట్టుకో !

**- ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని హెచ్చరించిన ఈటెల**

**- వ్యాపారులను బెదిరించిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుంది**

**- సిఎం పదవి చేపట్టిన నెలరోజుల్లో రెండు నాల్కల ధోరణి**

**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని, ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, ఖబర్దార్ అంటూ మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. వ్యాపారస్తులను బెదిరింపులకు గురి చేసిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెల రోజుల్లో రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని. ప్రధాని మోడీ మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారని చెప్పిన సిఎం మళ్లీ మోడీని విమర్శించడం చూస్తే మాజీ సిఎం కెసిఆర్ బాటలో నడుస్తున్నారని మండిపడ్డారు. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.కెసిఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారని విమర్శించిన రేవంత్‌రెడ్డి కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్ అంటూ..పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పార్టీ నిధులు పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందని స్పష్టత ఇచ్చారు. ఒక్క రాష్ట్రంలో ఉండి తానే అనుకుంటున్నావని, నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారని మర్చిపోకు అని రేవంత్‌కు చురకలు వేశారు.

# ఎలాంటి అనుమతులతో నడుపుతున్నారు...
# ఇటుక బట్టీలను అధికారుల అండదండలతోనా?

**- నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు**

**- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ ,రవాణా, విద్యుత్ ,కార్మిక శాఖ అధికారులు**

**మెదక్, మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా వివిద మండలాలలో మరియు నర్సాపూర్ నియోజకవర్గ మండలాలలో పుట్టగొడుగుల్లా ఇటుక బట్టీలు గ్రామాలలో ఇష్టం వచ్చిన చోట పక్కపక్కనే దూరంలో గ్రామాలకు ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. ఇలా కొన్ని గ్రామాలలో అధిక మోతాదులో ఇరువైపులా దర్శనమిస్తున్నాయి. అక్రమాలకు పుట్టగా ఇటుక బట్టీలు దర్శనమిస్తున్నాయి. ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే ముందుగా గ్రామపంచాయతీ మరియు మైనింగ్ ,రెవెన్యూ , కార్మిక శాఖ రవాణా శాఖ, విద్యుత్ శాఖ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుంది. అలాంటిది ఎటువంటి అనుమతి లేకుండా ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇటుక బట్టీలు పంట పొలాల్లో ఏర్పాటు చేయడమే కాకుండా స్థానికంగా ఉండే వనరులను కొల్లగొడుతున్నాయి. ఏళ్ల తరబడి వ్యాపారాలు కొనసాగుతున్న అధికారులు మాత్రం ఏలాంటి చర్యలకు నోచుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటుక బట్టీలు నిర్వహించే అక్రమార్కులు గ్రామాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో



ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకోవాలి. అలాగే వ్యవసాయ భూములకు నాలా అనుమతులు తీసుకొన్న తర్వాతే పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. వీటిలో ఏ ఒక్కటి అనుమతి లేకున్నా సదరు నిర్వాహకునిపై చర్యలు తీసుకొని బట్టీలను సీజ్ చేసే అధికారం రెవెన్యూ అధికారులకు ఉన్నా ఒక్కరిపైన కూడా చర్యలు చేపట్టలేదు. గ్రామ స్థాయిలో బహిరంగంగా వ్యాపారాలు కొనసాగిస్తున్న అధికారులు తమకేమి పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. . పట్టా భూములల్లో ఉన్న బోరులను సైతం వ్యాపారానికి అనుగుణంగా వాడుకుంటున్నారు. పరిసర ప్రాంతాలలోని కుంటల్లో, చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలించి ఇటుకల తయారీకి ఉపయోగిస్తు న్నారు. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లాలలో పలు గ్రామాలలో ఎలాంటి అనుమతులు చేకుండా ఇటుక బట్టీలు వెలిశాయి. గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద ఇటుకల వ్యాపారి వ్యవసాయ భూమిని లీజు తీసుకొని వ్యాపార పనులు చేపడుతున్నారు. చెరువు నుండి నల్ల మట్టిని 100ల ట్రిప్పులను డంపింగ్ చేసుకొని అధికారుల అండతో వ్యాపారి ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. పంట పోలాలను సైతం వదలకుండా ఇటుక వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలు లాగా నడిపిస్తున్నారు. పంటలు సాగుచేస్తున్న రైతులను మభ్యపెట్టి వారి పోలాలలో ఇటుకలు తయారు చేస్తున్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ను తమ వ్యాపారానికి వాడుకుంటున్న విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. గ్రామానికి 5కిలోమిటర్ల దూరంలో బట్టీలను ఏర్పాటు చేయాలనే నిబందనలు ఉన్న గ్రామానికి కూతవేటు దూరంలోనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేశారు. అలాగే బాల కార్మికులచే ఇటుక తయారీ చేస్తున్న ఇటుకబట్టి యాజమాన్యం పై తగు చర్య తీసుకున్న నాధుడే కరువయ్యారు. ఇటుక బట్టీలు కాల్చిన సమయంలో వెలువడే పోగతో గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు ప్రాణాలతో చెలగాటమాడే ఇటుక బట్టీలను గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయాలని అందుకు సంబంధిత అధికారులు,జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిని సారించి తగు చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వంద రోజుల్లో.. వంద తప్పులు, పదేళ్ల తరువాత.. రైతులకు తిప్పలు

**- నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన 'అబద్ధాల హస్తం' - వంద రోజుల కాంగ్రెస్ పాలనపై ఎక్స్ వేదికగా వంద ప్రశ్నలు సంధించిన బిఆర్ఎస్**

**హైదరాబాద్,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 7వ తేదీన అధికారం చేపట్టింది. దీంతో ఆదివారం(మార్చి 17) నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో.. వంద తప్పులు.. పదేళ్ల తర్వాత.. రైతులకు తిప్పలు అంటూ బిఆర్ఎస్ ఎక్స్ వేదికగా 100 ప్రశ్నలు సంధించింది. నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన 'అబద్ధాల హస్తం' అని విమర్శించింది.ఈ మేరకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ చేసిన ట్వీట్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రీట్వీట్ చేశారు.

### కాంగ్రెస్ 100 రోజుల పాలనపై బిఆర్ఎస్ వంద ప్రశ్నలు

1. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది..?2. రైతుభరోసా కింద రూ.15 వేలు ఇంకెప్పుడు..?3. రైతుబంధును సీరియల్ లాగా ఎంతకాలం సాగదీస్తారు..?4. వరి పంటకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఏమైంది ?5. ప్రతి మహిళకు రూ.2500 హామీ మరిచిపోయారా..?6. మూడు నెలలైనా పెన్షన్లను రూ.4000 కు ఎందుకు పెంచలేదు..?7. ఒకటో తేదీన జీతాలన్నారు. అందరికీ ఎందుకు అందడం లేదు..?8. 200 యూనిట్లు దాటితే మొత్తం కరెంట్ బిల్లు ఎందుకు కట్టాలి..?9. గృహజ్యోతికి ఏటా 8 వేల కోట్లు అవసరమైతే బడ్జెట్లో 2400 కోట్లే ఎందుకు పెట్టారు..?10. దళితబంధు పథకాన్ని అర్ధాంతకరంగా ఎందుకు నిలిపివేశారు..?11. అంబేద్కర్ అభయహస్తం పథకం అడ్రస్ లేకుండా ఎందుకు చేశారు..?12. ఒకే ఒక్క రోజు ప్రజాభవన్‌కు వెళ్లి.. ఆ తరువాత ఎందుకు ముఖం చాటేశారు..?13. చిన్న లోపాన్ని భూతద్దంలో చూపెట్టి మేడిగడ్డ బ్యారేజీపై ఎందుకు కుట్ర చేశారు..?14. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును ఎందుకు పక్కన పెట్టేశారు..?15. భూగర్భ జలాలు అడుగంటుతున్నా చెరువులు ఎందుకు నింపడం లేదు..?16. పంట చేతికొచ్చే సమయంలో రైతులకు సాగునీళ్లివ్వకపోవడం ఘోరం కాదా..?17. పదేళ్ల తరువాత పచ్చని పంటలు ఎండిపోవడం మీరు చేసిన పాపం కాదా..?18. వేళాపాళా లేని కోతలు, కరెంట్ షాకులతో ఇంకెంతమంది రైతులను బలి తీసుకుంటారు..?19. సమైక్యరాష్ట్రంలో కొనసాగిన రైతు ఆత్మహత్యలకు మళ్లీ తెరలేపడం నేరం కాదా..?20. పంజాబ్‌ను తలదన్నిన తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా ఎందుకు మార్చారు..?21. యాసంగి సాగు గణనీయంగా తగ్గినా ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి..?22. వాటర్ ట్యాంకర్లతో పంటలు కాపాడుకునే దుస్థితిని ఎందుకు కల్పించారు..?23. బోర్ల రాంరెడ్డి ఎదుర్కొన్న ఆనాటి పరిస్థితి మళ్లీ రైతులకు ఎందుకొచ్చింది..?24. పల్లెలు పట్టణాల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు ఎందుకు పాతరేశారు..?25. నాణ్యత లేని కరెంట్ వల్ల కాలిపోతున్న మోటర్లకు బాధ్యులెవరు..?26. మళ్లీ యూరియా కోసం క్యూలైన్ లో నిలబడే సంస్కృతి ఎందుకు తెచ్చారు..?27. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అప్పగించారు..?28. మిషన్ భగీరథను మూలనపడేసి.. మళ్ళీ ట్యాంకర్ల రాజ్యమా..?29. ఫ్రీ బస్సు అని ఆశపెట్టి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తారా..?30. ఆటో డ్రైవర్ల పొట్టగొట్టి.. ఏటా ఇస్తామన్న రూ.12 వేలు ఎగ్గొడతారా..?31. పదేళ్లు సంతోషంగా ఉన్న నేతన్నల జీవితాలను ఎందుకు ఆగం చేశారు..?32. ఆర్డర్లు ఇవ్వకుండా సాంచాల సంక్షోభాన్ని ఎందుకు సృష్టించారు..?33. ఆత్మగౌరవంతో బతుకుతున్న నేతన్నలను అవమానిస్తారా..?34. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేస్తారా..?35. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన పెట్టుబడులను మీ ఖాతాలో వేసుకుంటారా..?36. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ కంపెనీ చెన్నైకి తరలిపోతున్నా గుడ్లప్పగించి చూస్తారా..?37. కేన్స్ సెమీ కాన్ సంస్థను గుజరాత్ రాష్ట్రానికి ధారాదత్తం చేస్తారా..?38. ప్రపంచం మెచ్చిన టీఎస్ ఐపాస్‌ను కాదని.. కొత్త పాలసీ పాటపాడతారా..?39. గురుకుల నియామకాల్లో వెయ్యి బ్యాక్ లాగ్ పోస్టులు మిగలడం మీ వైఫల్యంకాదా..?40. పచ్చని వికారాబాద్ అడవులపై రాడార్ చిచ్చు పెడతారా..?41. నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలకు తెరతీస్తారా..?42. శంషాబాద్ మెట్రోను ముందుచూపు లేకుండా ఎలా రద్దుచేస్తారు..?43. దేశానికే తలమానికం లాంటి ఫార్మా సిటీని ముక్కలు చేస్తారా..?44. కళ్యాణలక్ష్మి పథకంతో ఇస్తామన్న తులం బంగారం ఏమైంది..?45. %భీతీవవ ా=ూ% పై మాటతప్పి ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు దోచుకుంటారా..?46. రక్షణ భూముల అప్పగింతలో బీఆర్ఎస్ కష్టాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటారా..?47. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు పాతరేసి ఆ రూట్‌లో శాశ్వతంగా మెట్రో లేకుండా చేస్తారా..?48. గొర్రెల పథకం లబ్ధిదారులు డీడీలు కట్టినా ఇంకెప్పుడు పంపిణీ చేస్తారు..?49. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీని ఇంకెప్పుడు పూర్తి చేస్తారు..?50. సాక్షాత్తు ప్రియాంకా గాంధీ హామీఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైంది..?51. కెసిఆర్ కిట్ - రూ.13 వేల ఆర్థిక సాయాన్ని ఇస్తారా..? లేదా..?52. గర్భిణీలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ పథకం ఏమైంది..?53. వెంటనే తెల్ల కార్డులను అందిస్తామన్న హామీ అమలు ఇంకెప్పుడు..?54. విద్యార్థుల బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కు ఎందుకు బ్రేకులు వేశారు..?55. ధరణి పోర్టల్‌ను దెబ్బతీయడం దళారుల రాజ్యం కోసమేనా..?56. ధూపదీప నైవేద్యం పథకాన్ని కొండెక్కించడం సమంజసమేనా..?57. 33 జిల్లాలను కుదించాలని కుట్ర చేయడం తిరోగమన చర్య కాదా..?58. వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములపై కన్నేయడం తప్పు కాదా..?59. సొంత ప్రభుత్వంలోని దళిత ఉపముఖ్యమంత్రిని అవమానిస్తారా..?60. సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీని అర్ధాంతరంగా ఎందుకు నిలిపివేశారు..?61. బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన 30 వేల ఉద్యోగాల భర్తీని మీ ఖాతాలో వేసుకుంటారా..?62. ప్రభుత్వ నియామకాల్లో మహిళలకు రిజర్వేషన్లలో నష్టపరుస్తారా..?63. ఉద్యోగాలకు ఫ్రీగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పి.. ఫీజు వసూలు చేస్తారా..?64. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తామన్న పెండింగ్ డిఏలు ఇంకెప్పుడు ఇస్తారు..?65. మూడు నెలలుగా పీహెచ్ సీల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి జీతాలు ఇవ్వరా..?66. 38 మందికి పైగా ఆటోడ్రైవర్ల బలిదానాలకు బాధ్యులు మీరు కాదా..?67. 175 మంది రైతుల ఆత్మహత్యలకు కారణం మీరు కాదా..?68. సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలకు తెరతీసింది మీరు కాదా..?69. గురుకులాల్లో విద్యార్థినుల ఆత్మహత్యలు మీకు కనిపించడం లేదా..?70. పంచాయతీ ఎన్నికలు పెట్టకుండా స్పెషల్ ఆఫీసర్‌లకు పాలన అప్పగిస్తారా..?71. అప్పు చేయడం తప్పు అని.. మీరే వేల కోట్ల రుణాలు ఎలా తీసుకుంటారు..?72. అధికారంలోకి రాగానే మళ్లీ ఇసుక మాఫియాకు దారులు తెరిచారా..?73. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా..?74. సచివాలయం ముందు తెలంగాణ తల్లికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహం ఎలా పెడతారు..?75. రాష్ట్ర అధికార చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణాన్ని ఎందుకు తొలగిస్తారు..?76. జై తెలంగాణ అని నినదించిన పాపానికి లాఠీలతో రెచ్చిపోతారా..?77. బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్న బీజేపీతో చీకటి ఒప్పందాలెందుకు..?78. గుజరాత్ మోడల్‌ను మెచ్చుకుని తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారా..?79. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖర్చులకు తెలంగాణను ఏటీఎంగా మార్చేశారా..?80. పరిపాలనను గాలికొదిలేసి.. ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతూనే ఉంటారా..?81. బిఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టి ఇంకెన్ని అక్రమ కేసులు పెడతారు..?82. పచ్చని తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా మార్చింది మీరు కాదా..?83. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండని అన్నదాతలను అవమానిస్తారా..?84. కౌలు రైతులకు ఎకరానికి 15 వేల హామీని ఇంకెప్పుడు నిలబెట్టుకుంటారు..?85. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న మాట మరిచిపోయారా..?86. విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అడ్రస్ ఎక్కడ..?87. రూ.3 లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాల హామీని గాలికి వదిలేశారా..?88. సాగునీరు లేక లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా.. నష్టపరిహారం అందించరా..?89. 18 ఏళ్లు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఎప్పుడిస్తారు..?90. యూత్ కమిషన్ ఏర్పాటు %--% రూ.10 లక్షలు వడ్డీ లేని రుణ హామీ ఏమైంది..?91. తెలంగాణ అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారా..?92. ఎస్సి విద్యార్థులకు ఇస్తామన్న విద్యా జ్యోతులు పథకం గుర్తుందా..?93. పవర్ లూమ్స్, ఇతర పరికరాలపై 90 శాతం సబ్సిడీ గ్యారెంటీ ఏమైంది..?94. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసేదెప్పుడు..?95. మైనిఫెస్టోలో రూ.1.70 లక్షల కోట్ల హామీలిచ్చి.. బడ్జెట్‌లో నిధులు కేటాయించరా..?96. పదేళ్లలో పెంచిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని వందరోజుల్లోనే దెబ్బతీస్తారా..?97. ఎన్నికలకు ముందు మీ పార్టీ ఇచ్చిన ఐదు డిక్లరేషన్లను మీరే కాలరాస్తారా..?98. బాబుతో కలిసి తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసే కుతంత్రాలు చేస్తారా..?99. విభజన హామీలు నెరవేర్చని కేంద్రంపై అంత ప్రేమ ఎందుకు..?100. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. తెలంగాణను అంధకారంలోకి నెట్టేస్తారా..?

# వర్షాలకు భారీగా దెబ్బతిన్న పంటలు..
# పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి,మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ మండలంలోని అన్నారం, చించోలి, కిష్టాపూర్ గ్రామాల్లో అకాల వర్షాలకు భారీగా పంటలు దెబ్బతిన్నాయి.విషయం తెలుసుకున్న పోచారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడి ఓదార్చారు. ఎవరు అధైర్య పడొద్దని అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్ల సిద్ధం

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,**
**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఏప్రిల్18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుందని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏప్రిల్ 25వ తేదీ ఆఖరి గడువు అని, 26న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. వరంగల్ పార్లమెంటుకు సంబంధించి హనుమకొండ జిల్లాలో రెండు నియోజక వర్గాలు (వరంగల్ పశ్చిమ, పరకాల ) ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు నలుగురు ఏఆర్వోలను నియమించినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పరకాల నియోజకవర్గంలో రెండు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల అరవై ఆరు మంది ఓటర్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు లక్షల 81 వేల 798 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో చేరేందుకు





నామినేషన్లు వేసే రోజు వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రూ.50వేల రూపాయలలోపు నగదు దొరికితే వాటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను ఉన్నట్లయితే వాటిని వదిలేస్తారని, 50వేలపైబడి 10 లక్షల రూపాయల నగదు వరకు తీసుకెళ్తు తనిఖీ బృందాలు పట్టుకున్నట్లయితే నియమించిన జిల్లా అధికారుల కమిటీ సంబంధిత పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. పది లక్షల రూపాయలకు పైగా పట్టుబడినట్లైతే ఆదాయ పన్ను శాఖకు అప్పగిస్తామన్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించి, అదేవిధంగా ఎన్నికల నియమావళికి సంబంధించి ఏడు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డిస్ట్రిక్ట్ ఇంటలిజెన్స్ కమిటీ, ఎంసీఎంసీ కమిటీ, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్, డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ, డిస్ట్రిక్ట్ మీడియా సెల్, సోషల్ మీడియా సెల్, డిస్ట్రిక్ట్ కంప్లైంట్ అండ్ మానిటరింగ్ సెల్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ఫిర్యాదుల కోసం 1800 425 1816 మరియు 1800 425 1126, 1950 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై ఉన్న పోస్టర్లు, కరపత్రాలు, కటౌట్లు, హోర్డింగ్లను 24 గంటలలోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న వాటిని 72 గంటల్లోపు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు మూడు కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని, 10 కంపెనీల వరకు కేంద్ర బలగాలు వస్తాయన్నారు. కేంద్ర బలగాలతో సమస్యాత్మక ప్రాంతాలలో రూట్ మార్చ్ ( కవాతు)ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకార కార్మికులకు శిక్షణ, ప్రశంసా పత్రాలు



**వరంగల్, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నుండి శనివారం వరకు ఈ యొక్క ఐదు రోజుల చేపల పెంపకం కార్యక్రమంలోమెరుగైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ సభ్యులు, మత్స్యకార కార్మికులు శిక్షణ కార్యక్రమంలో మెరిగైన శిక్షణ నేర్చుకొని ప్రశంసా పత్రాలు పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం (ఎన్ఎఫ్ డి బి ) మామ్నూరు వరంగల్ ప్రముఖ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రాథమిక మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బోళ్ల బిక్షపతి, సభ్యులు పెసర్ మహేందర్, రావుల రాజేష్, బోళ్ల క్రాంతి సునంద్ కుమార్, బోనగిరి రాజేష్, జీర్రా సురేష్, బాలబోయిన కృష్ణ క్రాంత్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ మత్స్యశాఖ సైంటిస్టులు డాక్టర్ గణేష్, డాక్టర్ సాయి కుమార్ ,డాక్టర్. ప్రకాష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆపిల్ ప్లే స్కూల్లో తృతీయ వార్షిక దినోత్సవ వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి,మార్చి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట లోని బాపూజీ నగర్ లో శనివారం 'ఆపిల్ ప్లే స్కూల్" మూడవ వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ-రాజేందర్ రెడ్డి, రావెల రామారావు, ఎస్ఐ ట్రాఫిక్, పంజ కల్పన హాజరై విద్యార్థులకు తల్లిదండ్రులకు విద్యా అంశాలపై మంచి సందేశాన్ని ఆపిల్ ప్లే స్కూల్ యొక్క సేవలను కొనియాడడం జరిగింది. ఆపిల్ ప్లే స్కూల్ డైరెక్టర్ గంధమల్ల రాజు, ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ.. ఆపిల్ ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తెలియజేశారు. అదేవిధంగా ఆపిల్ ప్లే స్కూల్ కి ప్రభుత్వ ఆమోదం లభించిందని, భవిష్యత్తులో స్కూల్ ను విస్తరించి మరింత నాణ్యమైన సేవలు అందించి విద్యార్థులను భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆపిల్ ప్లే స్కూల్ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, నాయకులు సిరిల్ లారెన్స్, డివిజన్ అధ్యక్షులు అస్గర్, శివకృష్ణ, ఇప్పశ్రీకాంత్, సమతా, రేవతి, నాగరాజు, దార్ల రాజకుమార్, బిడరి రాజేందర్, మధు, నీకుంజన్, దొంగల కుమారుస్వామి, భానుచందర్, వీరేష్, బబ్లు, కిరణ్, భరత్ రాజ్, శ్యామ్, ప్రభాకర్, మల్లేశం, జానపట్ల యాదగిరి, బండారి నర్సింగ్, రామ్, పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఘనంగా అనాధ ఆశ్రమా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హనుమకొండ, మార్చ్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా సుబేదారి అనాధ ఆశ్రమ హాస్టల్ లో ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. పాఠశాలలో 1979-80లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు 35ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు. సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి వచ్చి ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం హాస్టల్లో తమకు విద్య నేర్పిన ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కుటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. వారు మట్కాడుతూ. తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక అనాధ ఆశ్రమ హాస్టల్ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బండారి రవీందర్, శనిగారపు సురేష్, వెంకటేష్, రంజిత్ కుమార్, పి వెంకన్న, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# మహావీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బిసిల వాటా సాదిద్దాం

**- ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకుల పిలుపు**
**- 320 కిలో మీటర్లు పూర్తి చేసి కడవెండికి చేరిన బిసి పాదయాత్ర**

**మహబూబ్నగర్, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పీడిత ప్రజల విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేసిన నల్ల నర్సింహులు, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి, మారోజు వీరన్న లాంటి మాహావీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు పటేల్ వనజక్క, వెలుగు వనితక్క, హిందూ బిసి మహాసభ అద్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ లు పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా కోసం ఈ నెల ఒకటిన మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి వీరుడు పండుగ సాయన్న గ్రామంలో ప్రారంభమైన బి.సి మహాయాత్ర 17వ రోజు 320 కిలో మీటర్లు పూర్తి చేసుకొని ఆదివారం జనగామ జిల్లా దేవురుప్పుల మండలం కడవెండి కి చేరుకున్న సందర్భంగా దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహులు, స్థూపాల దగ్గర నివాళులు అర్పించి మాట్లాడారు. ఆనాటి నిరంకుశ పాలనకు ఎదురుంచి పోరాడిన ధీరులు నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య ల స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం జరిగే పోరులో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20న రగునాథపల్లి మండలం సర్దార్ సర్వాయి పాపన్న స్వస్థలం ఖిలాశాపురంలో సాయంత్రం జరుగు ముగింపు పాదయాత్రకు వేలాదిగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలే నుండి కాన్షీరాం వరకు ఎంతోమంది మహనీయులు బి.సి ల కోసం పోరాడారని, కాకాకలెల్కర్ కమీషన్, మండల్ కమీషన్ లాంటివి ఎన్నో నివేదికలు, సిపారులు వచ్చినా అవి అమలుకు నోచుకోక బి.సి లకు తీవ్ర అన్యాయం జరుగు



తుందని అన్నారు. పాదయాత్రకు గ్రామ గ్రామాన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, వీరుల కన్న కడవెండి ప్రజల స్ఫూర్తితో భారతదేశంలోని బి.సి లను ఐక్యం చేసి చట్టసభల్లో బి.సి వాటా, మహిళ బిల్లులో బి.సి కోటా సాధిస్తామని అన్నారు. దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో పాల్గొని త్యాగాలు చేసిన బి.సి లు నేడు బిసి విముక్తి కోసం జరిగే పోరులో ముందుండాలని పిలుపు నిచ్చారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి పోరాడిన వీరుడు నల్ల నరసింహులు కూతురు నల్ల అరుణ, దొడ్డి కొమురయ్య వారసుడు దొడ్డి బిక్షపతి లు పాదయాత్ర కు సంఘీ భావంగా మాట్లాడారు. మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అండగా ఉంటామని అన్నారు. పాదయాత్రకు సంఘీభావం తెలుపడానికి వరంగల్ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, ఉద్యమ నాయకులు సోమ రామమూర్తి, సూరం నిరంజన్, గోధుమలు కుమారస్వామి, సామాజిక సేవకురాలు దిడ్డి ధనలక్ష్మి, హైదరాబాద్ నుండి వచ్చిన తిప్పని ముకుంద, నాగమణి సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో బాగమైనారు. తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు గిరగాని క్రాంతి గౌడ్ పాదయాత్రికులను శాలువాలతో సత్కరించారు. ఈ పాదయాత్ర బృందంలో ఆల్



ఇండియా ఒబిసి జాక్ వైస్ ఛైర్మన్ ఏటిగడ్డ అరుణ పటేల్ నాయకులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, పర్వత సతీష్, చాపర్తి కుమార్ గాడ్గే, సూరారపు రమాదేవి కొంగర నరహరి, సుజాత, మొగిలి బాలస్వామి, గడిపె విమల, ఎర్రమల్ల శ్రీనివాస్, బత్తుల రామనర్సయ్య, విశ్వపతి, పెంట అజయ్ పటేల్, కుంట విజయ్ కుమార్, అనంతుల రాంప్రసాద్, దుబ్బకోటి ఆంజనేయులు, సింగారపు అరుణ, చెన్న శ్రావణ్ కుమార్, బొల్లికొండ సుదర్శన్ గౌడ్, ఆది సంజీవ తదితరులు పాల్గొన్నారు. కడవెండి మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు యాదవ్, తాటిపెల్లి మహేష్, కాశబోయిన నగేష్, బెల్లి సోమయ్య, పంతం సోమయ్య, పెద్ది సత్యనారాయణ, కాశబోయిన మల్లేష్, నల్ల వీరస్వామి, అసనాల మల్లాజీ,పైండ్ల బాల్ నర్సు, వరికెల రతన్, బత్తుల సత్తయ్య, మామిడాల మదార్, పైండ్ల రవి, కామునిపెల్లి నరసింహాచారి, ఆవుల రాములు, మైనాల చంద్రయ్య, మారుసాని కొండయ్య, బనారి మైసరావు, రేషపల్లి కృష్ణమూర్తి, పైండ్ల వెంకట రమణ, ధరగాని మైసరావు, ఇంగె నరసయ్య, కాశబోయిన కేశయ్య, కందుల నర్సయ్యలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## కామ్రేడ్ వెంకటయ్య వర్ధంతిని జయప్రదం చేయండి




**తొర్రూర్,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గోపాల్ గిరి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ యనమాల వెంకటయ్య రెండవ వర్ధంతి సభను విజయవంతం చేయాల్సిందిగా సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ సభ్యులకు కోరుతున్నారు. 18వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు గోపాల్ గిరిలో గల వారి స్థూపం వద్ద వర్ధంతి కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు ,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.

## ఇఫ్తార్ విందులో తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం, మార్చి 17 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నేలకొండపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే రంజాన్ పండుగ ప్రతీ ఒకరికి సకల శుభాలు కలగచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి భద్రయ్య, చెర్వు స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఇనుగాల వెంకట్రామ్ రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన ఏరుకొండ రవీందర్

**ఆత్మకూర్, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూర్ మండల కేంద్రంలో పి.ఎ.సి. యస్ చైర్మెన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అతను మాట్లాడుతూ తెలంగాణలో అనగారిణ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని 100 రోజుల పాలన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలనలో ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొంటుందని తెలిపారు అదే విధంగా పరకాల నియోజక వర్గంలో ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి 2024 తన ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసిన వెంకట్రామ్ రెడ్డి కి (కూడా) చైర్మెన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి భారాస అధికారంలో ఉన్నప్పుడు అధికార పార్టీ వాళ్ళు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన నియోజక వర్గ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాదుకుంటూ కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తు నిరుత్సహపదకుండా పార్టీని బలోపేతం చేయడంలో కృషి చేసినారు, రానున్న లోక్ సభ , స్థానిక సంస్థల ఎన్నికలలో యం.యల్.ఎ రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి అధ్వర్యంలో విజయదుంధిబి మోగించి వరంగల్ నగరాన్ని, పరకాల నియోజక వర్గాని అన్ని అభివృద్ధి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



## భావనఝురి పుస్తకావిష్కరణ



**ఖమ్మం, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనా ఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీ చౌక్ లోని సూర్యా ప్లాజా లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య అవిష్కరించారు.తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తి కి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వర రావు అధ్యక్షత న జరిగిన ఈ సభలో తులసి రామానుజాచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33 కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్నీ సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీ ఆర్ పురుషోత్తమ రావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

**- పట్టించుకోని అధికారులు**



**చిట్యాల, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగే గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో వాటర్ ట్యాంక్ పై భాగాన సలాకలు వంగి కింద పడిపోవడానికి సిద్ధంగా ఉన్న మెట్ల గోడ ఉంది.ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు వాటర్ ట్యాంక్ క్లీన్ చేసే టైంలో ప్రమాదం జరుగుతుందని భయపడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బిజెపి రామడుగు మండల ప్రధాన కార్యదర్శిగా పూరెల్ల శ్రీకాంత్ ఎన్నిక



**రామడుగు, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా రామడుగు మండల కేంద్రనికి చెందిన పూరేళ్ల శ్రీకాంత్ గౌడ్ నియమిస్తూ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్తు,పార్టీ అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు. బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

**- టేకుమట్ల ఎస్సై ప్రసాద్**



**టేకుమట్ల, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభంవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మార్చి18 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి వ్యక్తులైన గుంపులు గుంపులుగా ఉండరాదని సూచించారు. టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి జిరాక్స్ సెంటర్లు పరీక్ష సమయ ప్రారంభం నుండి పరీక్ష అయిపోయేంతవరకు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని యజమానులను కోరారు. ఈ యొక్క నిబంధనలను పాటించని వారిని ఎలాంటి వారినైనా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నిబంధనలను ఉల్లంగించినట్లైతే వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## వారసత్వ భూమిని అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- విలేకరుల సమావేశంలో బాధితుడు సిద్ధి శ్రీనివాసరావు**



**ఖమ్మం, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తాతతండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్ బుక్ లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాధీనంలో ఉన్న 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎంటర్ కాలేదని, తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించి ఇతరులకు విక్రయించిన మొరిమేకల వెంకటనారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, 14వ డివిజన్ కు చెందిన సిద్ధి శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వే నెంబర్ 230లో ఎ. 07-28 కుంటల పట్టాభూమి ఉన్నది. సరిహద్దులు కలిగి స్వాధీనంలో ఉన్నటువంటి 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు ధృపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు. ఇట్టి విషయమై వారిపై కేసు నమోదు అయ్యిందన్నారు. వారి ద్వారా నాకు ప్రాణహాని ఉంది అనుక్షణం భయపడుతున్నామన్నారు. మా దగ్గర ఉన్న వారసత్వ భూపత్రాలను పరిశీలించి, అట్టి భూమిని సర్వే చేయించి, మాకు న్యాయం చేయాలని సిద్ధి శ్రీనివాసరావు జిల్లా అధికారులను వేడుకున్నాడు.

## మరిపెడ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ



**మరిపెడ, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏకగ్రీవంగా మరిపెడ మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా ఆకుల హరికృష్ణ ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు అధ్యక్షతన ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల హరికృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు బిజెపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నన్ను నమ్మి ఈ పదవి నాకు ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం అన్ని విధాల కష్టపడి పార్టీ బాగోగులు చూసుకుంటూ పార్టీని నమ్ముకుని ఉన్నానని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొంటు పార్టీ సేవలో పాలుపంచు నందున నాకు ఈ అవకాశం వచ్చిందని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం మండలం నాయకత్వం నన్ను గుర్తించి మండల అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాబోయే సర్పంచి ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ ముందుకు కొనసాగాలని అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎంపీ గా సీతారాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులు వైవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మోసంగి మురళి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి గృహం వద్ద యాచకుడు మృతి



**తొర్రూరు,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని అన్నారం రోడ్డు పక్కన గల అతిథి గృహం ప్రాంతంలో గుర్తుతెలియని యాచకుడు మృతి చెందినట్లు తొర్రూర్ ఎస్సై తెలిపారు. వివరాలలోనికి వెళితే 17వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో 50 నుండి 50 సంవత్సరాల మధ్య గల యాచకుడు అనారోగ్యంతో పడిపోగా ఆ ప్రాంత వాసులు ప్రథమ చికిత్స చేయించినప్పటికీ సదరు వ్యక్తి చనిపోవడం జరిగింది. మృతుడి లేత బూడిద రంగు షర్టు ధరించి బ్లూ కలర్ వైట్ పాయింట్ వేసుకొని ఉన్నాడు.తెలుపు నలుపు రంగులో తల వెంట్రుకలు కలిగి తెల్లని గడ్డంతో ఉన్నాడు. వివరాలు తెలిసినవారు ఉంటే ఈ రెండు సెల్ నెంబర్లకు సమాచారం అందించాలని తొర్రూర్ ఎస్సై కోరారు ఎస్సై నెంబర్ 8712656982 అలాగే పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656 9 8 4 తెలియపరచండి

## ఇనుగాలను( కూడా) చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సాయిలి ప్రభాకర్



**గీసుగొండ, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిలి ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో కష్టకాలంలో పార్టీని కాపాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ నాయకులను, కార్యకర్తలను, కంటికి రెప్పలా కాపాడుకుంటూ రెండు పర్యాయాలు టికెట్ రాకున్నా పార్టీ మారకుండా పార్టీ కోసం పనిచేస్తున్న ఇనుగాల వెంకట్రాం రెడ్డిని అధిష్టానం గుర్తించి (కూడా) చైర్మన్ గా నియమించడం ఎంతో గర్వకారణంగా ఉందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఇనుగాల వెంకటరామిరెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అదేవిధంగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, నష్టపోయిన వెంకట్రాం రెడ్డి కి రానున్న మూడేళ్లలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ ముఖ్యమంత్రిని, అధిష్టానాన్ని పరకాల నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నాము. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వెంకట్రాం రెడ్డికి (కూడా) చైర్మన్ గా ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పదేళ్ల కాలంలో రెండుసార్లు టికెట్ మిస్ అయిన పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ఇనుగాల కు ఇవ్వడం,ఈ ఐదేళ్ల కాంగ్రెస్ పార్టీ కాలంలో రానున్న రెండున్నర ఏళ్లలో ఎమ్మెల్సీగా కూడా అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి ని,కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మేమందరం వేడుకుంటున్నాను.

## ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- బకాయిపడ్డ డిఏ విడుదల చేయాలి- ఫిట్మెంట్ పెంచాలి**

**- ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్**



**ఖమ్మం, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు దన్నుగా నిలిచారని మూడు నెలల్లో 22 కోట్లమందిని గమ్య స్థానాలకు చేర్చారని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్ తెలిపారు. ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన కార్మికుల పట్ల ఫిట్మెంట్, హెచ్ఎస్ఏ బకాయిపడ్డ డిఏ చెల్లింపులలో వివక్ష తగదని ఆయన అన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఎస్. బాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో బోస్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింట్మెంట్ డేట్ ఫిక్స్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు కేవలం 21 శాతం ఫిట్మెంట్ ఇవ్వడం - శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు ఫిట్మెంట్ ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన తర్వాత కార్మికులకు పని భారం విపరీతంగా పెరిగిందని సిబ్బంది. బస్సుల సంఖ్యను పెంచకుండానే ప్రయాణికుల సంఖ్య రెండు రేట్లు పెరిగిందని ఇది కార్మికుల -పట్ల శాపంగా మారి విధి నిర్వహణ ప్రాణ సంకటంగా మారిందన్నారు. ఓవర్ లోడ్తో పాటు సమయపాలన -లోపించిందని ఏ బస్సు ఎప్పుడు గమ్య స్థానం చేరుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ రంగంలోనైనా పోరాడేది కార్మికులకు అండగా నిలిచేది ఏఐటియుసి అనుబంధ సంఘాలేనని సింగరేణి, ఆర్టీసీ, బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్ సహా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏఐటియుసి పోరాటాలు చారిత్రాత్మకమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికు - వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మిక చట్టాలను సవరించిందని ఆయన తెలిపారు. కార్మిక పోరాటాలకు తలొగ్గి చట్ట అమలును తాత్కాలికంగా వాయిదా వేసింది కానీ లేకపోతే భారతీయ న్యాయ సంహిత చట్టం డ్రైవర్ల -పాలిట శాపంగా మారేదని, భవిష్యత్తులో ఏ డ్రైవర్ కూడా తన వృత్తిని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడేదన్నారు. -అధికారం కోల్పోయాక బిఆర్ఎస్కు కార్మికులు, కార్మిక చట్టాలు గుర్తుకు వస్తున్నాయని అంతకు ముందు కార్మిక సంఘాలంటేనే మండిపడ్డ నేతలకు ఇప్పుడు గుర్తుకు రావడం శోచనీయమన్నారు. మహాసభలలో 21 తీర్మానాలపై ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. తీర్మానాల అమలుకు సంబంధించి తొలుత ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కాని పక్షంలో ఆందోళన బాట పట్టాలని తీర్మానించారు. రెండవ రోజు మహాసభలలో యూనియన్ సీనియర్ నాయకులు కె. పద్మాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఏఐటియుసి నాయకులు -నర్సింహాం, యూనియన్, ఏఐటియుసి నాయకులు ఈదురు వెంకన్న, పాటి అప్పారావు, తోట రామాంజనేయులు, -జే. రాఘవులు, జిడి ప్రసాద్, తిమ్మినేని రామారావు, కె. భాస్కర్, పిల్లి రమేష్, వెంకటరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్ర కేంద్రంను ప్రారంభించిన లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ



**రామడుగు, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల బస్సు స్టాప్ వద్ద ఆదివారం రోజున లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ దాసరి రవి శాస్త్రి మాట్లాడుతూఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా బస్టాప్ వద్దకు వచ్చే ప్రయాణికులు రోడ్డు వెంట వెళ్లే వివిధ గ్రామాల ప్రజల దాహం తీర్చుకునేందుకై చలివేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనుకయ్య, జనరల్ సెక్రెటరీ దాసరి రవి శాస్త్రి, జాయింట్ సెక్రెటరీ వడ్లురి సిద్దు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తడగొండ మల్లేశం, దాసరి సంపత్,సేవా సంస్థ సభ్యులు ఆరెల్లి రాజశేఖర్, ఈరెల్లి శశికుమార్, దాసరి చంద్రయ్య, రేణిగుంట అశోక్,దాసరి రాజయ్య,దాసరి మోహిత్, రేణికుంట బాబు రాజు,ముదిగంటి మధు రెడ్డి, దాసరి రాజేందర్ రెడ్డి,లింగంపల్లి రవి, ఈరెల్లి నరసయ్య, సిపెల్లి పోచయ్య,కొలిపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పిల్లలు వత్తిడి లేకుండా రాయాలి

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



**పరకాల,మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి పరీక్షలు మొదలవుతున్న కారణంగా పిల్లలు వత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి , ఈ దిగువ జాగ్రత్తలు తీసుకోవాలి.పిల్లలు సమయానికి అరగంట ముందే సెంటర్ కు వెళ్లాలి.హల్ టిక్కెట్లు , పెన్నులు మరచి పోకుండ తీసికొని వెళ్లాలి.వత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి.పరీక్షలు రాయడానికి వెళ్లే ముందు తప్పక అల్పాహారం తీసుకుని వెళ్ళాలి.ప్రభుత్వం పిల్లల చదువు కొరకు ఎంతో కర్చు చేస్తునందున తల్లి దండ్రులు పిల్లల ఎదుగుదల కోసం కష్టపడతారని పిల్లలు పరీక్షల పట్ల నిర్లక్ష్యము తో ఉండొద్దని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు.